COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 17 జూలై, 2023.

# ప్రత్యేక హెూదా ఉద్యమాలలో పాల్గొన్నవారిపై కేసులు ఉపసంహరించాలి

## - సిపిఐ(ఎం) డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కావాలని ఉద్యమం చేసిన వారిపై కేసులు ఉపసంహరించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. యోగివేమన విశ్వవిద్యాలయ విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం పునర్విచారణకు పిటిషన్ వేసి శిక్షలు పడేలా చేయడం విద్యార్థులపై కక్ష సాధించడమే. రాష్ట్ర ప్రభుత్వ చర్యను సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది.

బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావుల వేదికలు వివిధ రూపాలలో తమ నిరసనను తెలియజేశాయి. అందులో భాగంగా 2016 ఆగస్టు 8న సిఎం సొంత జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించడానికి ప్రయత్నించారన్న ఆరోపణలతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులపై పొద్దుటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా పోలీసులు విచారణ సరిగ్గా చేయలేదని సాక్ష్యాలను, పక్కాగా పెట్టలేదని పునర్విచారణ చేయడం కోసం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం సిఆర్‌పిసి సెక్షన్ 242 క్లాజ్ 2 ప్రకారం కేసును బలంగా ఉండడం కోసం మరిన్ని ఆధారాలను చేరుస్తూ పిటిషన్ వేసింది. సెక్షన్ 311 క్రింద సాక్షులను మళ్ళీ కోర్టుకు పిలిపించి విద్యార్థి నాయకులకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ప్రవేశపెట్టడమంటే ప్రత్యేక హెూదా పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతున్నది.

ఎన్నికలలో గెలవడానికి వైఎస్సార్ సిపి కూడా ప్రత్యేక హెూదాను సాధనంగా వాడుకుంది. అధికారంలోకి వచ్చాక ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను, ఆత్మగౌరవాన్ని పక్కన పెట్టి కేంద్రానికి దాసోహం అయ్యింది చాలక తన స్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థి నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం దుర్మార్గం. రాష్ట్ర ప్రయోజనాలపై సమావేశం నిర్వహించిన విద్యార్థి నాయకులపై క్రిమినల్ ప్రొసీజర్ 242, 311 సెక్షన్లతో పిటిషన్ వేయడం, విచారణ జరిగిపోయిన కేసును తిరగదోడి పునర్విచారణ చేసి శిక్షలు పడేలా చేయడం రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు నిదర్శనం. ప్రజాసమస్యలపై పోరాడే వారిపై క్రిమినల్ చట్టాలను ప్రయోగించడం అప్రజాస్వామికం.

ప్రశ్నించే గొంతులను తొక్కిపెట్టడానికి తెచ్చిన జివో నెం.1 విషయంలో కోర్టునుండి ఎదురుదెబ్బ తగిలిన తరువాత కూడా వైసిపి ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవడం లేదు. ప్రజాఉద్యమాలను ఎంత అణచాలని చూస్తే అంత వేగంగా పెరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఈ వైఖరిని ఖండించాలని కోరుతున్నాము.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి